GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు

ఆదివారం 29-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఎస్‌బీఐ ఫౌండేషన్ మెరుగైన సేవలు అందించాలి

నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నాగర్ కర్నూల్ , వనపర్తి గద్వాల జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనతో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో 'ఎస్‌బీఐఎఫ్ జీవనం–టీబీ ముక్త్', 'ఎస్‌బీఐ గ్రామ సక్షమ్' కార్యక్రమాలను ప్రారంభించారు.

మిగతా 4లో

యువతి ప్రాణాలు తీసిన కార్తీక దీపం



కార్తీక మాసంలో వెలిగించుకునే దీపమే ఆమె పాలిట శాపంగా మారింది. కార్తీక దీపం ఓ యువతి ప్రాణాలు తీసింది. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. కార్తీక దీపం అంటుకుని యువతి ప్రాణాలు కోల్పోయింది. అడ్డగుట్ట వెస్ట్రన్ హిల్స్‌లో నివాసముంటున్న సాయి వెంకట సింధు (18) రోడ్ నంబర్ 5లో ఓ బోటిక్ నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నది. అయితే సాయి వెంకట సింధు ఎప్పటిలాగే ఈ నెల 12న తన పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా.. గేటు వద్ద వెలిగించి ఉన్న కార్తీక దీపం ప్రమాదవశాత్తు ఆమె చీరకు అంటుకుంది. మంటలు ఒక్కసారిగా ఎక్కువవడంతో యువతికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన కుటుంబసభ్యులు సాయి వెంకట సింధును ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది. యువతి మృతితో వెస్ట్రన్ హిల్స్‌లో విషాదచాయలు అలుముకున్నాయి. కండ్ల ముందే విగతజీవిగా మారిన కన్న కూతురును చూసిన ఆమె తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

కుటుంబ కలహాల కడలి.. ముగ్గురు చిన్నారుల బలి!

కేశంపేట,(క్రైమ్ మిర్రర్): కుటుంబ కలహాలు, అనుమానం ముగ్గురు పసిప్రాణాలను బలిగొన్న హృదయ విదారక ఘటన కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య నెలకొన్న విభేదాల నేపథ్యంలో ఇంట్లో ఉన్న నీటి సంపు గుంతలో పసి పిల్లలను పడివేసిన తల్లి తను కూడా దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా,10 నెలల కవలలతో సహా రెండేళ్ల చిన్నారి ముగ్గురు కుమార్తెలు మృత్యువాత పడటం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామం కన్నీటి సంద్రంలో మునిగిపోయింది. పోలీసుల ,గ్రామస్తుల,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, కందేన చెన్నయ్య(చందు) (29)కు శ్రీహర్ష (22), 2023లో వివాహమైంది. చెన్నయ్య డీజే ఆపరేటర్‌గా పనిచేస్తుండగా,వీరికి ప్రియ (2), ప్రిన్సీ, ప్రీతి (11 నెలల కవలలు) అనే ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చెన్నయ్యకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న ఆరోపణల నేపథ్యంలో గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని, రెండు రోజుల క్రితం కూడా ఇదే విషయమై వివాదం జరిగినట్లు తెలిసింది.ఈ క్రమంలోనే శనివారం ఉదయం సుమారు 12 గంటల ప్రాంతంలో ఇంటి ప్రాంగణంలోని నీటి సంపు గుంతలో పిల్లలతోపాటు శ్రీహర్ష ఇంట్లో ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఈ సంఘటన గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే అక్కడికి చేరుకొని శ్రీహర్షను బయటకు తీశారు.అప్పటికే ముక్కు పచ్చలారని ముగ్గురు చిన్నారులు సంపులో



ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు.చనిపోయిన చిన్నారులను గ్రామస్తులు బయటికి తీశారు. కన్నవారి ఒడిలో ఆడుకోవాల్సిన పసిమొగ్గలు ఇలా విగత జీవులుగా మారడం గ్రామస్తులను కలచివేసింది. కుటుంబ కలహాలు ఇంతటి విషాదానికి దారితీయడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేశంపేట పోలీసులకు సమాచారం అందడంతో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తమ సిబ్బందితో గ్రామానికి చేరుకొని శ్రీహర్షను అదుపులోకి తీసుకున్నారు.మృతి చెందిన చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. శ్రీహర్షను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ నిర్వహిస్తున్నారు.ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

గడ్డిఅన్నారం నేతాజీనగర్‌లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

18వ పడి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. శరణుఘోషలతో మార్మోగిన నేతాజీనగర్

ఎల్బీ నగర్ (క్రైమ్ మిర్రర్): గడ్డిఅన్నారం నేతాజీనగర్ కాలనీలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు మొగిలి నరసింహ గురుస్వామి 18వ పడి సందర్భంగా శనివారం నిర్వహించిన ఈ పడిపూజా కార్యక్రమం స్వాముల శరణుఘోషలు, అయ్యప్ప భజన కీర్తనలతో ఆద్యంతం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గురుస్వామి మొగిలి నరసింహ ముఖ్య అతిథులు సబితా ఇంద్రారెడ్డి, ఈటల రాజేందర్ తదితరులను శాలువాలతో సత్కరించి, కార్యక్రమానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు సభ్యులు గుండా మల్లయ్య, మాజీ కార్పొరేటర్లు బద్దుల వెంకటేష్ యాదవ్, రంగా నర్సింహ





గుప్త, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, గండి సన్నీ యాదవ్, కాసం రాంరెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, సలీంపాషా, మేకల సత్యనారాయణ, అనంతుల శ్రీనివాస్, ఆంజనేయులు, జూలా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే గురుస్వాములు సిద్ధు ముదిరాజ్, బద్దుల మల్లేష్ యాదవ్, అరవింద్, చంద్రశేఖర్‌తో పాటు పలువురు నాయకులు, అధికారులు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పడిపూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





మెగా వైద్య శిబిరం విజయవంతం

256 మందికి ఉచిత వైద్య పరీక్షలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో కల్వకుర్తి పట్టణంలోని అక్షయ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సుమారు 256 మంది వైద్య శిబిరానికి హాజరై వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ బోడ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు మక్కాబుల్, చిత్తారి శ్రీనివాసులు, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, గణేష్ యాదవ్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన వారికి వైద్యులు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్షయ ఆసుపత్రి యాజమాన్యం షేక్ ఏజాస్, కిరణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. స్త్రీల వైద్య నిపుణురాలు, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ యశ్వంత్ రాణి మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పేర్లు నమోదు చేసుకున్న వారికి అన్ని రకాల శస్త్రచికిత్సలపై 50 శాతం రాయితీ కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షయ ఆసుపత్రి వైద్యులు సజని, షేక్ జావిద్, సిబ్బంది ప్రేమ్, ప్రశాంత్, మధు, సాయి, గిరిజ, తేజ, ప్రణయ్, శ్రీకాంత్, హరిప్రసాద్, నరేష్, కరుణాకర్, నందిని, సింధు, కావ్యలతో పాటు జూపల్లి సర్పంచ్ అనూష జగపతి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రేష్మ, సోఫీ, రెహానా తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ డివిజన్ నూతన కమిటీకి నియామక పత్రాలు..

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: మాదాపూర్ డివిజన్ నూతన కమిటీ సభ్యులకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్‌లి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.

నియమితులైన వారు: ఉపాధ్యక్షులు – విజయరామి రెడ్డి, వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శులు.. లింగస్వామి, రాజవర్ధన్ రెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు – నవీన్, ప్రధాన కార్యదర్శి – అఖిల్, ఉపాధ్యక్షుడు – ఓమేశ్వర్, కార్యదర్శి – శ్రీనివాస్,మహిళా మోర్చా అధ్యక్షురాలు – జయలక్ష్మి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు – అమరేందర్, ఎస్టీ మోర్చా – సురేష్, ఎస్సీ మోర్చా – గోపాల్ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న శంకర్‌పల్లికి ఎంపీ ఆర్. కృష్ణయ్య రాక



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి: జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య డిసెంబర్ 1వ తేదీన శంకర్‌పల్లిలో పర్యటించనున్నట్లు రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వడ్ల కృష్ణ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు, అవసరాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసే కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో విలేకరులతో మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అదేవిధంగా ఫీజు రియంబర్స్ మెంట్ చేయాలి బీసీలకు రావాల్సిన హక్కులు, నిధులు సాధించే దిశగా పోరాటం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వడ్ల కృష్ణ పిలుపునిచ్చారు.

రాచూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి..

ఎమ్మెల్యేకు వార్డు సభ్యుల వినతి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): రాచూరు గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం హైదరాబాద్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన సమస్యలను వివరిస్తూ పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రాచూరు నుంచి వెల్దండ వరకు ఇప్పటికే మంజూరైన బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని, గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన అంగన్వాడీ భవనాన్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. వార్డు సభ్యులు, నాయకుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. రాచూరు నుంచి వెల్దండ వరకు బీటీ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని, గ్రామంలోని ఇతర సమస్యల పరిష్కారానికి కూడా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరికిషన్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లేష్, వార్డు సభ్యులు సురేష్ రెడ్డి, కొంగల్ల శంకర్, దుబ్బ రామార్జున్, గుత్తి చంద్రశేఖర్, గోకమల్ల ప్రేమ్ కుమార్, పడకంటి వెంకటేష్, నాయకులు మాద్గుల జయరాం, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పాలమూరు టాలెంట్‌కు వెండితెర పిలుపు

- శాఖాపూర్‌లో '24 YEARS'తో సినీ సందడి
- స్థానిక కళాకారులతో సరికొత్త సినీ ప్రయోగం
- ఘనంగా ప్రారంభమైన షార్ట్ ఫిల్మ్ షూటింగ్
- కె. వినోద్ క్లాప్‌తో చిత్రీకరణ ప్రారంభం.. పెబ్బేరులోనూ కొనసాగనున్న షూటింగ్



వనపర్తి నవంబర్ 28 క్రైమ్ మిర్రర్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కళాకారుల ప్రతిభను వెండితెరపై ఆవిష్కరించేందుకు '24 గంటలు' షార్ట్ ఫిల్మ్ సిద్ధమైంది. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి సినీ సందడి నెలకొంది. శ్రీ మాచీ ప్రొడక్షన్ నంబర్--1 ఆధ్వర్యంలో రూపొందిస్తున్న ఈ షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణను నిర్మాత కె. వినోద్ క్లాప్ కొట్టి ఘనంగా ప్రారంభించారు.

స్థానిక నటీనటులకు ప్రాధాన్యత.. జిల్లా ప్రతిభకు పెద్దపీట

ఈ సందర్భంగా దర్శకుడు అశోక్ మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన స్థానిక నటీనటులను ఎంపిక చేసి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన కళాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ షార్ట్ ఫిల్మ్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. మొదటి రోజు షూటింగ్‌ను శాఖాపూర్ గ్రామంలో ప్రారంభించామని, తదుపరి సన్నివేశాలను పెబ్బేరు మున్సిపల్ పరిధిలో చిత్రీకరించనున్నట్లు వెల్లడించారు.

ముగ్గురు నిర్మాతలు.. ప్రతిభావంతులైన నటీనటుల బృందం

ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను అశోక్ నిర్వహిస్తుండగా, బాలవర్ధన్, అంజి, వినోద్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. షార్ట్ ఫిల్మ్‌లో మౌనిక, సలీం, నరసింహ, సర్వారెడ్డి, అక్తార్, మహేష్, జశ్వంత్, నాగరాజు, హేమంత్ తదితరులు నటిస్తున్నారు. పాలమూరు కళాకారులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు, స్థానిక ప్రతిభను సినీ ప్రపంచానికి పరిచయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని చిత్ర బృందం వెల్లడించింది. శాఖాపూర్‌లో ప్రారంభమైన ఈ చిత్రీకరణతో పెబ్బేరు ప్రాంతంలో సినీ వాతావరణం నెలకొంది. స్థానిక కళాకారుల భాగస్వామ్యంతో తెరకెక్కుతున్న '24 గంటలు' షార్ట్ ఫిల్మ్‌పై ఆసక్తి వ్యక్తమవుతోంది.

విద్య విముక్తికి ఆయుధం

- కులవివక్ష నిర్మూలనకు యువత కృషి చేయాలి
- పాలడుగు నాగార్జున



క్రైమ్ మిర్రర్,నల్లగొండ:- మహాత్మా జ్యోతిబా ఫూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక సమానత్వం, మహిళా సాధికారత కోసం కృషి చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. స్థానిక నల్గొండ బీసీ హాస్టల్‌లో మహాత్మా జ్యోతిబా ఫూలే 136వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిబా ఫూలే తన జీవితాన్ని అణగారిన వర్గాల విముక్తి కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం, కులవివక్ష నిర్మూలన కోసం అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. 1873లో రచించిన గులాంగిరి పుస్తకం ద్వారా కులవ్యవస్థలోని అసమానతలను ఎండగట్టి, శూద్ర, అతిశూద్రుల ఐక్యతను, విద్య ప్రాధాన్యతను, స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం ఆవశ్యకతను సమాజానికి చాటిచెప్పారని తెలిపారు. తన సహచరి సావిత్రిబాయి ఫూలేతో కలిసి మహిళా విద్యకు పునాదులు వేసి, బాలికల విద్య కోసం అనేక అవరోధాలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. నేటికీ సమాజంలో కులవివక్ష, అంటరానితనం, మహిళలపై హింస, విద్యలో అసమానతలు కొనసాగుతున్నాయని, వాటి నిర్మూలనకు యువత ముందుకు రావాలని కోరారు. కులం పేరుతో మనుషులను విడదీయకుండా శాస్త్రీయ దృక్పథంతో, రాజ్యాంగ విలువలతో సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యను ఆయుధంగా చేసుకొని అజ్ఞానాన్ని, కులవివక్షను పారద్రోలడమే మహాత్మా జ్యోతిబా ఫూలేకు మనం అర్పించే నిజమైన నివాళి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి నరసింహ లక్ష్మణ్ రమేష్ నరేష్ శ్రీనివాసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు సేవ చేయడం అభినందనీయం.

మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి.



కేశంపేట,క్రైమ్ మిర్రర్: పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఎన్నారై గోగు వెంకట్ నారాయణ రెడ్డి సేవ చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. గ్రామస్థాయిలో ఇంతకుముందు ఎవరు చేయని విధంగా ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి గ్రామంలోని ఆపరేషన్ నిర్వహిస్తున్న ఘనత వెంకట్ నారాయణ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పల్లె నర్సింగ్ రావు,లేమామిడి మాజీ సర్పంచ్ లు గోగు శశివర్ధన్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, దిద్దెల శ్రీనివాసులు,బాలాజీ, నారాయణరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మల్లేష్ గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు...

క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఫౌండేషన్ సమకూర్చిన క్షయ వ్యాధి గుర్తింపు మొబైల్ వైద్య వాహనాన్ని, 'శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్' సంచార పశువైద్య వాహనాన్ని ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అదనపు కలెక్టర్ బి చెన్నయ్య, ఎస్బిఐ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎస్‌బీఐ ఫౌండేషన్, భవిష్య భారత్ సంస్థ ప్రతినిధులు, క్షయ వ్యాధిగ్రస్తులకు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మొబైల్ వైద్య, పశువైద్య వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఎస్‌బీఐ ఫౌండేషన్, భవిష్య భారత్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'జీవనం -- టీబీ ముక్త్' కార్యక్రమం ద్వారా క్షయ వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, మొబైల్ వైద్య యూనిట్ ద్వారా వ్యాధి నిర్ధారణ, స్క్రీనింగ్ సేవలను ప్రజల చెంతకు తీసుకెళ్లనున్నట్లు వివరించారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలు, గ్రామీణ ప్రాంతాల్లో క్షయ వ్యాధి అనుమానితులను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆరోగ్య సేవలతో అనుసంధానం చేయడం ద్వారా సకాలంలో చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. 'ఎస్‌బీఐ గ్రామ సక్షమ్' కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలు అందించడమే లక్ష్యమని ఎంపీ తెలిపారు. 'శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్' సంచార పశువైద్య వాహనం ద్వారా రైతుల పశువులకు అవసరమైన వైద్య సేవలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, మందులు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఆరోగ్య సేవలను విస్తరించడం, విద్యావకాశాలను పెంపొందించడం, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందించడం, మహిళలు, యువతకు జీవనోపాధి అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పశు సంవర్ధక రంగాలు, జీవనోపాధి తదితర అంశాల్లో గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎస్‌బీఐ ఫౌండేషన్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.... ఎస్‌బీఐ ఫౌండేషన్ సీఎస్ఆర్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మొబైల్ వాహనం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి పౌష్టికాహార కిట్లు అందించడంతో పాటు, వ్యాధి పూర్తిగా నయమయ్యే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. రైతులకు ఉపయోగపడే పశువైద్య వాహనం ద్వారా పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, అవసరమైన మందులు అందించనున్నట్లు తెలిపారు. ఎంపీ మల్లు రవి ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలో ఈ కార్యక్రమాలను అమలు చేసేందుకు ఎస్‌బీఐ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొంటూ, సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ... ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవతో ఎస్‌బీఐ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ మొబైల్ వాహనాలను నాగర్‌కర్నూల్ జిల్లాకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. జిల్లాలోని మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి పౌష్టికాహార కిట్లు, అవసరమైన వైద్య సేవలు అందించడం ద్వారా వ్యాధి నియంత్రణకు మరింత అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. పశువైద్య వాహనం ద్వారా గ్రామీణ రైతులకు అవసరమైన సేవలు వారి గ్రామాల వద్దే అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల అవసరాలను



గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎంపీ మల్లు రవిని అభినందిస్తూ, జిల్లాలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎస్‌బీఐ ఫౌండేషన్, భవిష్య భారత్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందించడం, వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ క్షయ వ్యాధి గుర్తింపు వాహనాలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం ద్వారా క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. ఎస్బిఐ డిప్యూటీ సీఈవో ప్రత్యూష్ మల్హోత్రా మాట్లాడుతూ.... 'టీబీ ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ మొబైల్ వాహనాల ద్వారా రెండేళ్ల పాటు నిరంతరాయంగా సేవలు అందించనున్నట్లు వివరించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వ్యాధి పూర్తిగా నయమయ్యే వరకు పౌష్టికాహార కిట్లు అందజేస్తామని తెలిపారు. 'శాలిహోత్ర' సంచార పశువైద్య వాహనం ద్వారా ఘజపశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, అవసరమైన మందులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సేవలు ముఖ్యంగా గ్రామీణ రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ....., క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. 2027 నాటికి దేశాన్ని క్షయ రహితంగా మార్చాలనే లక్ష్య సాధనకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోవడంలో చొరవ చూపాలని, ఎస్‌బీఐ ఫౌండేషన్ ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని కోరారు. అనంతరం టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారంతో కూడిన ఆహార పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏల్.డి.ఎం చంద్రశేఖర్, క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ రఫిక్, భవిష్య భారత్ డైరెక్టర్ హేమంత్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్, ఏడీసీ, ఎస్‌బీఐ స్థానిక అధికారులు, మేనేజర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ఇస్తామా ఏర్పాట్లలో భాగంగా మంజీరా పైప్‌లైన్ రోడ్డులో కల్వర్టు మరమ్మతు పనుల పరిశీలన

శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని మంజీరా పైప్‌లైన్ రోడ్డులో చేపడుతున్న కల్వర్టు మరమ్మతు పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, డీఈ జగదీష్, కౌన్సిలర్లు గణేష్, సమ్మి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రమౌళి, కో-ఆప్షన్ సభ్యులు మహమూద్, మైనారిటీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శంకర్ పల్లి ఎంపీడీవో కార్యాలయంలో జెండర్ సమానత్వంపై మహిళా ప్రజాప్రతినిధులకు అవగాహన సమావేశం

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి: జెండర్ సమానత్వంపై మహిళా సర్పంచులు, మహిళా ఉపసర్పంచులు, మహిళా కౌన్సిలర్లకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్ వి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో లింగ సమానత్వంపై విస్తృతంగా చర్చించాలని, మహిళలు, పురుషులకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించే దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలు, మగపిల్లలను పెంచి పోషించేది తల్లులేనని, తల్లులుగా, ప్రజాప్రతినిధులుగా ఆడపిల్లలు, మగపిల్లలను సమానంగా చూడాలని అన్నారు. గ్రామపంచాయతీలకు కిశోర బాలికలను ఆహ్వానించి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ఆడపిల్లలు, మగపిల్లలు ఇద్దరూ సమానమేనని చిన్నప్పటి నుంచే కుటుంబాల్లో, సమాజంలో అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామపంచాయతీలో జెండర్ ఈక్వాలిటీపై చర్చలు నిర్వహించి సమానత్వ భావనను పెంపొందించాలని పిలుపునిచ్చారు.



సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 28: భారతీయ సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. వేణుగోపాల్ కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సమతా స్టల్‌లో ఉన్న ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ కుల అసమానతల నిర్మూలన కోసం ఫూలే చేసిన పోరాటాలు నేటికీ ఆదర్శనీయమని అన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన ఆయన సమసమాజ స్థాపన కోసం కృషి చేశారని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి ఫూలేకు విద్యాబుద్ధులు నేర్పించి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు ఫూలే అని కొనియాడారు. సావిత్రిబాయి ఫూలే మహిళలు, అణగారిన వర్గాల పిల్లలకు విద్యాబోధన ప్రారంభించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించారని తెలిపారు. అంటరాని పిల్లల కోసం ఫూలే దంపతులు అనేక పాఠశాలలను ప్రారంభించి విద్యా చైతన్యానికి బాటలు వేశారని పేర్కొన్నారు. భారతీయ సామాజిక పరివర్తనలో ఫూలే దంపతుల సేవలు మరువలేనివని వేణుగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, రచయిత డప్పోల్ల రమేష్, మహిపాల్, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యకు మార్గదర్శకుడు జ్యోతిరావు ఫూలే

నివాళులు అర్పించిన నీలం మధు ముదిరాజ్



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 28: మహిళా విద్యకు మార్గదర్శకుడిగా, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా జ్యోతిరావు ఫూలే చిరస్మరణీయులని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్‌లో తన నివాసంలో ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఫూలే ఎనలేని కృషి చేశారని కొనియాడారు. మహిళా విద్య, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఫూలే దంపతులు చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఫూలే దంపతులు స్థాపించిన సత్యశోధక్ సమాజ్ సమాజంలో కులవివక్ష, అంటరానితనం నిర్మూలనకు, సమానత్వ భావన పెంపొందించడానికి విశేషంగా దోహదపడిందన్నారు. మహిళలకు విద్యను అందించి, సామాజిక మార్పునకు బాటలు వేసిన ఫూలే దంపతుల ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని, వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.

శంకర్‌పల్లిలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి వేడుకలు



క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి: శంకర్‌పల్లి పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో నెలకొన్న కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళలకు విద్య అందించాలనే సంకల్పంతో తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం పాఠశాలలను ప్రారంభించి విద్యా విప్లవానికి నాంది పలికారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని, సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రతి ఒక్కరికీ అందాలనే ఆశయంతో పనిచేశారని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గం నేటి సమాజానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి మోహన్, శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదపాటి చంద్రమౌళి, కౌన్సిలర్ గణేష్, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ గౌడ్, జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, బీసీ నాయకులు నరేష్ కుమార్, ముదిరాజ్ శీను, కృష్ణ, వెంకటేశం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక.. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

డిసెంబర్ 1, 2 తేదీల్లో నాగర్ కర్నూల్‌లో నిర్వహణ.. 30న ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో డిసెంబర్ 1, 2 తేదీల్లో జిల్లా స్థాయి సైన్స్ అండ్ సోషల్ వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శన, పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థుల ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది బాల వైజ్ఞానిక ప్రదర్శనకు 'సుస్థిరమైన, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం విజ్ఞానశాస్త్రం, సాంకేతికత మరియు ఆవిష్కరణలు' అనే ప్రధాన ఇతివృత్తాన్ని నిర్ణయించినట్లు డీఈఓ వివరించారు. ఈ ఇతివృత్తానికి అనుగుణంగా ఏడు ఉప ఇతివృత్తాల ఆధారంగా విద్యార్థులు తమ ప్రాజెక్టులను రూపొందించాల్సి ఉంటుందన్నారు. మెరుగైన జీవనం కోసం కృత్రిమ మేధస్సు, హరిత ఇంధనం–పర్యావరణ పరిరక్షణ, గణిత నమూనాలు–గణనాత్మక ఆలోచనా విధానం, ఆరోగ్యం–పరిశుభ్రత–పారిశుద్ధ్యం, దేశీయ వ్యవసాయ పద్ధతులు, గ్రామీణ పరివర్తన కోసం విజ్ఞానశాస్త్రం, విపత్తుల నిర్వహణ వంటి అంశాలను ప్రాజెక్టుల రూపకల్పనకు ఎంపిక చేసుకోవచ్చని సూచించారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వాటికి ఆచరణాత్మక పరిష్కారాలను చూపించే విధంగా నమూనాలను రూపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు, వ్యవసాయ అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణాభివృద్ధి, విపత్తుల నివారణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సైన్స్ ప్రదర్శనతో పాటు సోషల్ వైజ్ఞానిక ప్రదర్శన కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సామాజిక సమస్యలు, ప్రజల జీవన విధానాలు, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, చారిత్రక అంశాలు, సామాజిక మార్పులకు సంబంధించిన నమూనాలు, ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించవచ్చన్నారు. పుస్తక పరిజ్ఞానాన్ని సమాజంలోని వాస్తవ పరిస్థితులకు అన్వయిస్తూ సమస్యలకు పరిష్కారాలు చూపించేలా ప్రాజెక్టులు రూపొందించాలని సూచించారు. ఈ తరహా ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు పరిశోధన, విశ్లేషణ, సమస్యల పరిష్కారం, బృంద స్ఫూర్తితో పనిచేయడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఎంతగానో దోహదపడతాయని డీఈఓ తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్, సోషల్ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి ప్రాజెక్టులను ముందుగానే సిద్ధం చేయించాలని కోరారు. ఈనెల 30న నిర్వహించే రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ప్రాజెక్టుల వివరాలను నమోదు చేసుకొని, డిసెంబర్ 1, 2 తేదీల్లో జరిగే ప్రదర్శనలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ శాస్త్రీయ ప్రతిభను, సృజనాత్మక ఆలోచనలను చాటుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ పిలుపునిచ్చారు.

శిల్పారామంలో అలరించిన "శృంగార శ్రీనివాసం" కూచిపూడి నృత్య నాటికలి



క్రైమ్ మిర్రర్ మాదాపూర్ మాదాపూర్: శిల్పారామం మాదాపూర్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శృంగార శ్రీనివాసం కూచిపూడి నృత్య నాటిక ప్రేక్షకులను ఎంతగానో అలరించింది.ఈశ్రీ సాయి లలిత కళా సమితి మరియు కళాభారతి విశాఖపట్నం గురువర్యులు శ్రీ వివిఎస్ జగన్నాథ రావు శిష్య బృందం ఈ ప్రదర్శనను అందించారు. అన్నమయ్య సంకీర్తనల సమాహారంతో రూపొందించిన ఈ నాటికలో శ్రీనివాసుని శృంగార భావాన్ని కళాకారులు అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో నిహారిక, సుగుణ, భార్గవి, నీహారిక, రోషిని, హరిణి, జోష్నా, ధిల్లీ ఈశ్వరిలి తదితరులు పాల్గొని తమ నాట్య ప్రతిభతో మెప్పించారు.

డీలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు సమన్యాయం జరగాలి

జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గించడం తగదు: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. జనాభా నియంత్రణ, విద్య, వైద్యం, కుటుంబ సంక్షేమం వంటి రంగాల్లో ముందున్న దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే పరిస్థితులు రాకూడదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంటే జనాభా ప్రాతిపదికన లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను, అవసరమైతే వాటి సంఖ్యను పునర్వ్యవస్థీకరించే ప్రక్రియ అని ఎమ్మెల్యే వివరించారు. ఈ ప్రక్రియలో జనాభాను మాత్రమే ప్రధాన ప్రాతిపదికగా తీసుకుంటే ఉత్తర భారత రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ఎక్కువ స్థానాలు లభించే అవకాశం ఉంటుందని, తద్వారా దక్షిణ భారత రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యత తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ, జనాభా స్థిరీకరణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలకు తక్కువ పార్లమెంటరీ ప్రాతినిధ్యం కల్పించడం సమంజసం కాదన్నారు. జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, అదే కారణంతో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గించడం వాటికి అన్యాయం చేయడమేనని అభిప్రాయపడ్డారు. లోక్‌సభలో రాష్ట్రాల ప్రాతినిధ్య నిష్పత్తిలో మార్పులు చోటుచేసుకుంటే కేంద్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన, చట్టాల నిర్మాణం, జాతీయ స్థాయి రాజకీయ చర్చల్లో దక్షిణాది రాష్ట్రాల గొంతుక బలహీనపడే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర నిధుల కేటాయింపు నేరుగా లోక్‌సభ స్థానాల సంఖ్యపై ఆధారపడకపోయినా, జాతీయ విధానాల రూపకల్పనలో రాజకీయ ప్రాతినిధ్యం ప్రభావవంతమైన అంశంగా మారవచ్చని పేర్కొన్నారు. ఇటీవల చర్చకు వచ్చిన 50 శాతం సమాన పెంపు ప్రతిపాదన అమలైతే దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ స్థానాల వాటా తగ్గుతుందని ఇప్పుడే నిర్ధారించలేమని, వాస్తవ ప్రభావం తుది చట్టంలో పొందుపరిచే సీట్ల కేటాయింపు విధానంపై ఆధారపడి ఉంటుందని వివరించారు. నియోజకవర్గాల సరిహద్దుల పునర్వ్యవస్థీకరణలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా నియంత్రణలో విజయం సాధించిన దక్షిణ భారత రాష్ట్రాలకు తక్కువ రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలా? లేక దేశంలోని అన్ని ప్రాంతాలకు సమానమైన రాజకీయ ప్రాధాన్యత ఉండేలా చూడాలా? అని ప్రశ్నించారు. ఇది కేవలం నియోజకవర్గాల పునర్విభజన అంశం మాత్రమే కాదని, భారత సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల మధ్య రాజకీయ సమతుల్యతను కాపాడటానికి సంబంధించిన కీలకమైన అంశమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.

మహాత్మా పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


వెల్దండ మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, విద్యాభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కానుగుల జోగయ్య మాట్లాడుతూ... సమాజంలో కుల, మత, వర్గ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు, మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలన్న పూలే ఆలోచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీటీసీ లింగం గుత్తి వెంకటయ్య, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్, వార్డు సభ్యులు జంగిలి సునీత, ఆనంద్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్, జంగిలి శ్రీనివాసులు, జంగిలి రవికుమార్, మట్ట శ్రీనివాస్ గౌడ్, దాసరి బాలయ్య, రాజు నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

21 ఏళ్ల తర్వాత జగ్గారెడ్డి, హరీష్ రావు ఆత్మీయ కలయిక

మా కలయికలో రాజకీయాలు, మతలబులు లేవు: జగ్గారెడ్డి



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 28: పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నివాసానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు వెళ్లారు. జగ్గారెడ్డి కుటుంబంలో జరిగిన వివాహ వేడుకకు హాజరైన హరీష్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు 21 ఏళ్ల తర్వాత కలుసుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 2004లో హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో ఆయన ఛాంబర్‌లో కలిసి భోజనం చేసేవాళ్లమని గుర్తు చేసుకున్నారు. అనంతరం తాను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు హరీష్ రావును కలవలేదన్నారు. దాదాపు 21 ఏళ్ల తర్వాత మళ్లీ కుటుంబ వేడుకలో కలుసుకున్నామని తెలిపారు. తన కుమార్తె వివాహానికి హరీష్ రావును ఆహ్వానించలేకపోయానని, అయితే ఈ కుటుంబ వేడుకను ఆయన మిస్ కావొద్దనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఆహ్వానించానని చెప్పారు. గతంలో అనేక కార్యక్రమాలకు ఆయనను పిలవలేకపోయానని పేర్కొన్నారు. పదేళ్లపాటు హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆయనను కలవలేదని వెల్లడించారు. తమ ఇద్దరి కలయికలో ఎలాంటి రాజకీయాలు లేవని, ఎలాంటి మతలబు లేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాలు రాజకీయాలుగానే ఉంటాయని, హరీష్ రావు బీఆర్ఎస్‌లో అగ్రనేత అని, తాను కాంగ్రెస్‌లో టాప్ లీడర్ కాకపోయినా ఒక స్థాయి కలిగిన నాయకుడినని వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా కుటుంబ వేడుకలో కలుసుకోవడం సంతోషంగా ఉందని జగ్గారెడ్డి తెలిపారు.



ఉపాధ్యాయుడిగా విశేష సేవలు..

పదవీ విరమణ సందర్భంగా అబ్దుల్ ఖలిక్‌కు ఘన సన్మానం

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన అందించిన అబ్దుల్ ఖలిక్ పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యాబోధనతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలు నేర్పడంలో ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. అబ్దుల్ ఖలిక్ తన ఉద్యోగ జీవితంలో అందించిన సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అబ్దుల్ ఖలిక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ విరమణ అనేది బాధ్యతల నుంచి విశ్రాంతి పొందే సందర్భమే తప్ప, సమాజానికి అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కౌన్సిలర్లు నాజియా, మక్బుల్, ఏజాజ్, యువ నాయకులు దున్న సురేష్, మహిళా నాయకురాళ్లు రేష్మ, రెహనా తదితరులు పాల్గొని అబ్దుల్ ఖలిక్‌కు అభినందనలు తెలియజేశారు.

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 212వ వారం అన్నదాన కార్యక్రమం...

క్రైమ్ మిర్రర్ చందానగర్: హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 212వ వారం అన్నదాన కార్యక్రమం చందానగర్ గంగారంలో ఘనంగా నిర్వహించారు.212 వారాలుగా ఆగకుండా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమంలో ఈ వారం కూడా వందలాది మంది నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, కూలీలు, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు, చిన్నారులు పాల్గొని కడుపునిండా భోజనం చేశారు. వేడి వేడి అన్నం, పప్పు, కూరలు, పులిహోర, పెరుగన్నం ప్రేమతో వడ్డించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆకలితో ఎవరూ ఉండకూడదు, ఆకలి అనే మాట చందానగర్‌లో వినిపించకూడదనే సంకల్పంతోనే 212 వారాలుగా ఈ అన్నదానం చేస్తున్నామని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ఈ సేవా యాత్ర ఇలాగే కొనసాగుతుందని, 500 వారాలు, 1000 వారాలు దాటాలని ఆకాంక్షించారు. అన్నదానంతో పాటు పేద విద్యార్థులకు చదువు, అనారోగ్యంతో బాధపడే వారికి వైద్య సహాయం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం హోప్ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు, స్థానిక ప్రముఖులు, యువజన, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలి



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 28: రామచంద్రాపురం డివిజన్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం కూడా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రత్యేక శిబిరాలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా ఆదివారం నాడు కూడా 16 ప్రాంతాల్లోని ప్రత్యేక కేంద్రాలు పనిచేయనున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న ఈ 5లక్షల ఉచిత జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, ఆదివారం సెలవు దినమైనప్పటికీ ప్రత్యేక కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు తమకు సమీపంలోని కేంద్రాన్ని సందర్శించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని పథకంలో నమోదు చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కోరారు.

ఇందిరమ్మ భీమాతో పేద ప్రజలకు ధీమా



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న ఇందిరమ్మ బీమా పేద ప్రజలకు ధీమా అని ప్రజలు తెలంగాణ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని వెలిమినేడులో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోలి నరేష్ రజక శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులందరూ పథకానికి సంబంధించిన వివరాలను అందజేశారు ఈ పథకం ద్వారా అర్హులైన వాళ్లకు జీవిత బీమా రూపంలో ఆర్థిక భద్రత కల్పించడంతోపాటు కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అండగా నిలబడడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు పేద నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించే ఈ పథకం ఎంతో ప్రయోజనకరమని అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశ్రాంత జీవితంలో మనసులను హత్తుకునే ఆత్మీయత

ఆధ్యంతం ఆనందమయం



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: సమాజం ఏమాత్రం కాసింత తీరిక లేక ఉరుకుల పరుగులతో గజిబిజిగా శరవేగంగా ముందుకు సాగుతున్న నేటి తరుణంలో కొన్ని దశాబ్దాల క్రిందట కలిసి చదువుకున్న మిత్రులంతా ఒకే వేదికపై ఒక్కటైన వేళ వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఊహ తెలియని వయసు నుండి చదువు అనే అంశంతో ముడిపడిన స్నేహబంధం నేటి విశ్రాంత జీవితం వరకు వారిని విడదీయలేని ఆత్మీయ అనుబంధంగా పెనవేసుకుంది. దశాబ్దాల కాలం నాడు చదివిన రోజులను నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ అవధులు లేని ఆనందాన్ని పొందారు. మండలంలోని బోదులబండ గ్రామ హైస్కూల్లో 1970 నుండి 80 వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక శనివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో ఆధ్యాంతం ఆనందమయంగా సాగింది. నాడు తల్లిదండ్రుల భయ భక్తులు, గురువుల పట్ల అమితమైన గౌరవం, సమాజం పట్ల బాధ్యత, చదువు పట్ల ఇష్టంతో కష్టపడి చదివిన నాటి పూర్వ విద్యార్థులు నేడు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో నిశ్నాతులుగా ఉన్నత శిఖరాలకు చేరుకొని విశ్రాంత జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అప్పటి విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలతో పాటు పుస్తక ప్రేమికులుగా ప్రతి అంశాన్ని కూలంకుషంగా అర్థం చేసుకుంటూ సమాజం పట్ల సంపూర్ణమైన అవగాహన పెంచుకొని వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నత ఉద్యోగులుగా గుర్తింపు పొంది నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. తొలుత చిన్ననాడు తమతో కలిసి చదువుకొని ఆరోగ్య సమస్యలు వివిధ కారణాలతో మరణించి నేడు తమ మధ్య లేని ఆత్మీయ మిత్రులకు సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన నాటి ఉత్తమ ఉపాధ్యాయులు అవినేని శేషయ్యను పూర్వ విద్యార్థులంతా ఆత్మీయంగా గుండెలకు హత్తుకొని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాడు వారు నేర్పిన కఠోర విద్య, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు దోహదపడ్డాయని పలువురు పూర్వ విద్యార్థులు తమ కళ్లు చెమర్చిన ఆనందంతో అనుభూతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సమన్వయకర్త ఏటుకూరి రామారావు మాట్లాడుతూ దశాబ్దర కాలం తర్వాత తామంతా ఒకే వేదికపై ఒకటి కావడం వెలకట్టలేని ఆనందంతోపాటు నూతన శక్తి, ఉత్సాహాన్ని అందించిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ విశ్రాంత జీవితంలో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో విద్యారంగానికి అవసరమైన సేవలను తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు అందించాలని కోరారు. సమాజ హితం కోసం చేసే ప్రతి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గురువులు అవినీతి శేషయ్య, విశ్రాంత జాయింట్ కలెక్టర్ కణతాల వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ మల్లెల రామాచారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, నెల్లూరు అప్పారావు, జువ్వాజి నరసింహారావు, లెక్చరర్స్ కాకర్ల నాగేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు నెల్లూరి వీరబాబు, జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ భాస్కరరావు, రెవెన్యూ శాఖ మోత్కూరి వెంకటేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ తోటకూరి వెంకట్రావు, అనంతు లింగారావు, నిర్వహణ కమిటీ గూడవల్లి రామబ్రహ్మం, రాగి వీర బ్రహ్మచారి, కాకర్ల నాగేశ్వరరావు, ఏటుకూరి వెంకటనారాయణ, బండారుపల్లి నాగేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు ఘన నివాళి

గుండాలలో సదా మీ సేవ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- గుండాల మండల కేంద్రంలో సదా మీ సేవ దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మడి నటరాజ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను, విద్యా వ్యాప్తికి అందించిన కృషిని స్మరించుకున్నారు. ముఖ్యంగా మహిళా విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చేగూరి నరసింహులు, ఉపాధ్యక్షుడు సింగారం రమేష్, కోశాధికారి సజ్జనం మధు, మహిళా అధ్యక్షురాలు కాడబోయిన సోమలక్ష్మి, సలహాదారులు జవాజి మహేందర్, కచ్చిగళ్ల మధు, సభ్యులు కొమురయ్య, సుధాకర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



భూమి డబ్బుల వివాదం.. కన్నతండ్రిని కడతేర్చిన కొడుకు

10 గుంటల భూమి విక్రయంపై గొడవ..

హనుమయ్యగూడెంలో దారుణ ఘటన



క్రైమ్ మిర్రర్,పాలకీడు: భూమి విక్రయ డబ్బుల విషయంలో తండ్రితో జరిగిన వివాదం చివరకు హత్యకు దారితీసింది. పాలకీడు మండలం హనుమయ్యగూడెం గ్రామంలో తండ్రి, కొడుకుల మధ్య భూమి విక్రయానికి సంబంధించిన డబ్బుల వివాదం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమయ్యగూడెం గ్రామానికి చెందిన వడిత్య హుస్సేన్ (60) తనకున్న అర ఎకరం భూమిలో ఇటీవల 10 గుంటలను పాడియ తండాకు చెందిన సక్రూకు విక్రయించారు. ఈ విక్రయానికి సంబంధించి బయానా డబ్బుల విషయంలో తండ్రి హుస్సేన్‌కు చిన్న కుమారుడు రమేష్‌తో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో నవంబర్ 27వ తేదీ రాత్రి ఇద్దరి మధ్య గొడవ జరగగా, రమేష్ అల్యూమినియం బేసిన్, కర్రతో తండ్రిపై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. సమాచారం మేరకు, మృతుడి పెద్ద కుమారుడు నరసింహ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పాలకీడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, పాలకీడు మండల ఎస్ఐ కోటేష్ సంఘటనా స్థలాన్ని సందర్శించి, క్లూస్ బృందం సహాయంతో ఘటనకు సంబంధించిన ఆధారాలు సేకరించారు. ఈ ఘటనతో హనుమయ్యగూడెం గ్రామంలో విషాదం నెలకొంది.

గడ్డిఅన్నారం నేతాజీనగర్‌లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

18వ పడి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. శరణుఘోషలతో మార్మోగిన నేతాజీనగర్



ఎల్బీ నగర్ క్రైమ్ మిర్రర్: గడ్డిఅన్నారం నేతాజీనగర్ కాలనీలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు మొగిలి నరసింహ గురుస్వామి 18వ పడి సందర్భంగా శనివారం నిర్వహించిన ఈ పడిపూజా కార్యక్రమం స్వాముల శరణుఘోషలు, అయ్యప్ప భజన కీర్తనలతో ఆద్యంతం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గురుస్వామి మొగిలి నరసింహ ముఖ్య అతిథులు సబితా ఇంద్రారెడ్డి, ఈటల రాజేందర్ తదితరులను శాలువాలతో సత్కరించి, కార్యక్రమానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు సభ్యులు గుండా మల్లయ్య, మాజీ కార్పొరేటర్లు బద్దుల వెంకటేష్ యాదవ్, రంగా నర్సింహ గుప్త, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, గండి సన్నీ యాదవ్, కాసం రాంరెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, సలీంపాషా, మేకల సత్యనారాయణ, అనంతుల శ్రీనివాస్, ఆంజనేయులు, జూలా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే గురుస్వాములు సిద్ధు ముదిరాజ్, బద్దుల మల్లేష్ యాదవ్, అరవింద్, చంద్రశేఖర్‌తో పాటు పలువురు నాయకులు, అధికారులు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పడిపూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మెగా వైద్య శిబిరం విజయవంతం

256 మందికి ఉచిత వైద్య పరీక్షలు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో కల్వకుర్తి పట్టణంలోని అక్షయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సుమారు 256 మంది వైద్య శిబిరానికి హాజరై వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ బోడ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు మక్కూల్, చిత్తారి శ్రీనివాసులు, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, గణేష్ యాదవ్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన వారికి వైద్యులు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్షయ ఆసుపత్రి యాజమాన్యం షేక్ ఏజాస్, కిరణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. స్త్రీల వైద్య నిపుణురాలు, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ యశ్వంత్ రాణి మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పేర్లు నమోదు చేసుకున్న వారికి అన్ని రకాల శస్త్రచికిత్సలపై 50 శాతం రాయితీ కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షయ ఆసుపత్రి వైద్యులు సజని, షేక్ జావిద్, సిబ్బంది ప్రేమ్, ప్రశాంత్, మధు, సాయి, గిరిజ, తేజ, ప్రణయ్, శ్రీకాంత్, హరిప్రసాద్, నరేష్, కరుణాకర్, నందిని, సింధు, కావ్యలతో పాటు జూపల్లి సర్పంచ్ అనూష జగపతి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రేష్మ, సోఫీ, రెహానా తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ డివిజన్ నూతన కమిటీకి నియామక పత్రాలు..



క్రైమ్ మిర్రర్ మాదాపూర్: మాదాపూర్ డివిజన్ నూతన కమిటీ సభ్యులకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్‌లి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.

నియమితులైన వారు:

ఉపాధ్యక్షులు – విజయరామి రెడ్డి, వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శులు.. లింగస్వామి, రాజవర్ధన్ రెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు – నవీన్, ప్రధాన కార్యదర్శి – అఖిల్, ఉపాధ్యక్షుడు – ఓమేశ్వర్, కార్యదర్శి – శ్రీనివాస్,మహిళా మోర్చా అధ్యక్షురాలు – జయలక్ష్మి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు – అమరేందర్, ఎస్టీ మోర్చా – సురేష్, ఎస్సీ మోర్చా – గోపాల్ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

RISHARIYA FOUNDATION

వట్టిమర్తిలో నేడు ఉచిత వైద్య శిబిరం

కీశే మేడి లింగయ్య స్మారకార్థం వైద్య శిబిరం..

ప్రముఖ వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు

చిట్యాల క్రైమ్ మిర్రర్: రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీశే మేడి లింగయ్య గారి నెలమాసికం సందర్భంగా ఆదివారం (29-11-2026) వట్టిమర్తి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని వివిధ ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. న్యూరోసర్జన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ, డెంటల్ తదితర విభాగాలకు చెందిన వైద్యులు సేవలందించనున్నారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, గుండె సంబంధిత ప్రత్యేక పరీక్షలు నిర్వహించి మందులు అందించనున్నారు. ముఖ్య అతిథిగా ఆర్టీఐ కమిషనర్ దేశాల భూపాల్, విశిష్ట అతిథిగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొల్ల జయప్రకాష్ బాబు హాజరుకానున్నారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు.

సామాజిక రుగ్మతలను రూపుమాపిన మహోన్నత శిఖరం జ్యోతిరావు పూలే

జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి.

తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అధినేత -దొడ్ల వెంకట్

క్రైమ్ మిర్రర్,సదాశివపేట:-సదాశివపేట పట్టణంలోని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకొని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కులం మతం జాతి వైరుధ్యాలను తొలగించినటువంటి గొప్ప మహనీయుడు, అదేవిధంగా తన భార్యతో కలిసి 1848 సంవత్సరంలో పూణేలో స్త్రీలు చదువుకోవాలని మొట్టమొదటి పాఠశాలను నిర్మించారు. నాడు శ్రీలు బయటికి రావద్దని ఒక సాంప్రదాయం ఉండేది దానికి విరుద్ధంగా ఎదిరించి స్త్రీలకు విద్య అవసరం అని భావించి విద్యకు పెద్దపీట వేసినటువంటి మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే అని ఆయన అన్నారు. నేటి యువత, రాజకీయ నాయకులు కూడా ఆయనను అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ అధ్యక్షులు పరిగి శ్రీనివాస్,జిల్లా నాయకులు నవీన్ పార్టీ నాయకులు గాజుల కుమార్,సామాజిక కార్యకర్త శివకుమార్ ఎం నాగేష్ రజక సంఘం జిల్లా నాయకుడు పంచలింగాల రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

